# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం | 20 | జనవరి | 2025 పేజీలు: 6


# సమాచార చేరవేతలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి

**ఏఐ వినియోగంతో కలిగే ప్రయోజనాలపై న్యాయకోవిదులు విశ్లేషణ చేసుకోవాలి**

**జ్యుడీషియల్ ప్రాంతీయ సదస్సులో చర్చించిన సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు**








విశాఖపట్టణం, జనవరి 19 మనం న్యూస్ : కోర్టులు - మీడియా పరస్పర సహకారంతో, సమన్వయంతో పని చేయాల్సి ఉందని, జవాబుదారీ తనంతో కూడిన పనితీరును ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సుప్రీం కోర్టు, వివిధ హైకోర్టుల న్యాయమూర్తులు పేర్కొన్నారు. జ్యుడీషియరీ అండ్ మీడియా అనే అంశంపై జరిగిన మేథోపరమైన చర్చలో పలు అంశాలపై వారి ఆలోచనలు పంచుకున్నారు. ట్రయిల్ కోర్టులో, ఇతర న్యాయపరమైన అంశాల్లో మీడియా పాత్ర ఎలా ఉండాలి, దాని పరిధి, పరిమితులపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో జరిగిన సంఘటలను సోదాహరణంగా వివరించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భావితర జడ్జీలు ఎలా వ్యవహరించాలి అనే కోణంలో విశ్లేషణ చేశారు. పలు

..మిగతా 2లో




## విశాఖలో ప్లాస్టిక్ నిషేధానికి

# ప్రజల సహకారం అవసరం

**కార్యక్రమానికి పుష్ప-2 చిత్రం నటి కుమారి పావని**

**స్ఫూర్తిని కలిగించిన 100 అడుగుల లెట్స్ మేక్ ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్"**

**బీచ్ సేండ్ ఆర్ట్, క్రంచి టీ కప్స్**

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.**

విశాఖపట్నం, జనవరి 19: విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి చైతన్యవంతంతో సహకరిస్తూ ముందడుగు వేసిన సామాజిక మాధ్యమ ప్రభావశీలులు అందించిన సామాజిక సహకారం అభినందనీయమని, అందరికీ స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ, వైజాగ్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ర్స్, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్స్టాకమ్యూనిటీ, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సంయుక్తంగా ఆర్కే బీచ్ సమీపంలో నిర్వహించిన ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్ కార్యక్రమానికి పుష్ప-2 చిత్రం నటి కుమారి పావని , జీవీఎంసి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ర్స్ ముందుకు వచ్చిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ర్స్ సామాజిక బాధ్యతతో అందిస్తున్న సహకారం అభినందనీయమని, అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు కమిషనర్ తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను విశాఖ నగరంలో 2025 జనవరి ఒకటి నుండి నిషేధించడమైనదని, అందుకు ముందస్తుగా 45 రోజులు పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుతూ ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించడమైనదన్నారు. నగరంలో ప్లాస్టిక్ వస్తువులను అన్నిటినీ జీవీఎంసీ నిషేధించలేదని,ఈ విషయాన్ని ప్రజలందరూ ముఖ్యంగా గమనించాలని, ఏవైతే ప్లాస్టిక్ వస్తువులు తిరిగి పునరుత్పత్తికి ఉపయోగపడని ప్లాస్టిక్ వస్తువులను మాత్రమే నిషేధించడమైనదని, అనగా 120 మైక్రాన్ల లోపు ఉన్నటువంటి ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా విశాఖ నగరంలో నిషేధించడమైనదని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ప్రతి మనిషి జీవితంలో విడదీయరాని బంధంతో ముడిపడిపోతున్నాయన్నారు. మైక్రో ప్లాస్టిక్స్ మనకు తెలియకుండానే శరీరంలోకి వెళ్తూ క్యాన్సర్ కి కారణాలవుతున్నాయన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నగరంలో ప్రతి చోట, కాలువలలో, ప్రధాన గెడ్డలలో

..మిగతా 3లో

# నేటి నుంచి ఇంటర్న్ షిప్ మేళా

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్**

6

## సందర్శకులను ఆకట్టుకునేలా 'చలి' పేరుతో

# అరకు ఉత్సవ్

**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



అల్లూరి జిల్లా పాడేరు, జనవరి 19 మనం న్యూస్: సందర్శకులను, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా లిచలిలి పేరుతో అరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఆదివారం సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ లతో నిర్వహించిన వీడియో




5

# మీ ఇళ్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

**పిఎం సూర్యఘర్ పథకంతో బిల్లులకు చెక్**

**అదనపు ఆదాయానికీ మార్గం**



## సందర్శకులను ఆకట్టుకునేలా 'చలి' పేరుతో
# అరకు ఉత్సవ్

మొదటి పేజీ తరువాయి...

కాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. స్థానికంగా తాజంగి, లంబసింగి, వనజంగి, కొత్తపల్లి జలపాతాలు, చాపరాయి లాంటి ప్రదేశాలతో కూడిన వీడియోలను అరకు ఉత్సవ్ ప్రమోషన్ క్యాంపైన్లో చూపించాలన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళారూపాలను రోజువారి కార్యక్రమాలను రూపొందించాలన్నారు. వారికి అవసరమైన వసతి, భోజన, రవాణా ఏర్పాట్లను చూడాలన్నారు. అందుకు తగిన విధంగా కమిటీలను ఏర్పాటు చేసే బాధ్యతలను అప్పగించాలని సూచించారు. నోడల్ అధికారులకు వారి విధులు, బాధ్యతలు స్పష్టం చేయాలని ఆదేశించారు. విశాఖపట్నం నుండి అరకు వచ్చే వెళ్లే వారికి ట్రావెల్ ఆపరేటర్లతో మాట్లాడి సీట్లను బట్టి ఒక ధరను నిశ్చయించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆనరోరియం, వేదిక, బారికేడ్లు, రవాణా, వసతి, భోజన సౌకర్యాలు కల్పనకు, బడ్జెట్ అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. ఆహ్వాన పత్రికలు ప్రోటోకాల్ ప్రకారం సిద్ధం చేయాలన్నారు. అరకు ఉత్సవంలో స్ట్రీట్ లైట్లు, వెల్కమ్ ఆర్చులు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు తదితర అంశాలకు జీవీఎంసీ సహకారం తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో వివిధ ప్రదేశాల నుండి సమర్ధ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, పాడేరు ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, సిపిఓ ఎస్ ఎస్ ఆర్ కె పట్నాయక్, స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ శంకర్రావు, ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ వి. మురళి, అరకు తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

# సమాచార చేరవేతలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి

మొదటి పేజీ తరువాయి...

అంశాలపై సీనియర్ న్యాయమూర్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.



విశాఖపట్టణం ఏయూ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన సౌత్ జోన్–2 రెండు రోజుల జ్యుడీషియల్ ప్రాంతీయ సదస్సులో భాగంగా రెండో రోజు ఆదివారం జ్యుడీషియరీ అండ్ మీడియా, అడ్వాన్సింగ్ జ్యుడీషియల్ గవర్నెన్స్ థ్రూ ఎమెర్జింగ్ అండ్ ఫ్యూచర్ టెక్నాలజీస్ అనే అంశాలపై చర్చ నిర్వహించారు. ముందుగా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన కోర్టులు – మీడియా పాత్ర అనే అంశంపై చర్చ జరిగింది. రిసోర్స్ పర్సన్లుగా కేరళ హైకోర్టు న్యాయమూర్తి దేవన్ రామచంద్రన్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మౌషిమి భట్టాచార్య వ్యవహరించారు. పీపీటీ ద్వారా పలు అంశాలపై వివరణ ఇచ్చారు. అనంతరం అడ్వాన్సింగ్ జ్యుడీషియల్ గవర్నెన్స్ పై జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన చర్చ జరగ్గా... కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.ఎం. ముస్తాక్యు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి ఎం. సుందర్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. కేరళ హైకోర్టులో అనుసరిస్తున్న ఏఐ విధానాలను వివరించారు.

## విశ్వసనీయతను కలిగి ఉండాలి : జస్టిస్ కురియన్ జోసెఫ్

మీడియా అందించే సమాచారం విశ్వసనీయతను కలిగి ఉండాలని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ పేర్కొన్నారు. అదే పరస్పర సహకారానికి ప్రామాణికంగా నిలుస్తుందన్నారు. రెండు అంశాలపై జరిగిన చర్చా వేదికలను ప్రారంభించిన ఆయన కోర్టు వ్యవహారాల్లో, సమాచార చేరవేతలో మీడియా పాత్ర, తీర్పులు, ఇతర ప్రొసీజరల్ అంశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. వాటి ఆవశ్యతను తెలుసుకోవాలని, వినియోగంపై విశ్లేషణ చేసుకోవాలని పేర్కొన్నారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియాలు ప్రస్తుతం పోషిస్తున్న పాత్రపై అవగాహన కలిగి ఉండటంతో పాటు అప్రమత్తంగా ఉండాలని న్యాయమూర్తులకు సూచించారు. ఏపి ప్రాంతీయ సదస్సులో భాగంగా కేరళ హైకోర్టు న్యాయమూర్తి దేవన్ రామచంద్రన్ ఫోర్త్ ఎస్టేట్ గా ప్రాచుర్యం సంపాదించుకున్న మీడియాలో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయని, కొన్ని సందర్భాల్లో కోర్టులను, కోర్టు పరిధిలోని అంశాలపై ప్రభావం చూపిస్తున్నాయన్నారు. ప్రజల గొంతుకగా పని చేస్తున్న మీడియా మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని పేర్కొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను వార్తలుగా రాయకూడదని, నిజాలను నిర్ధారించుకొని వాస్తవాలను వార్తలుగా ప్రచురించాలని హితవు పలికారు. సున్నితమైన అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలని, పరిస్థితులను అర్థం చేసుకొని నడుచుకోవాలని సూచించారు. ట్రయల్ అంశాలను ముందుగా బహిర్గత పరచకూడదని, ప్రతికూల ప్రభావాలను చూపరాదని హితవు పలికారు.

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మౌషిమి భట్టాచార్య మాట్లాడుతూ జ్యుడీషియరీ విభాగంలో పని చేసే వారంతా మీడియాపై, అక్కడ జరిగే పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కోల్ కతాలో జరిగిన ఆర్జీకర్ ఆసుపత్రి ఘటన, ఇతర ఘటనల్లో మీడియా వ్యవహరించిన తీరును ప్రస్తావించారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియాకున్న పరిమితుల గురించి ఇరు వర్గాలూ తెలసుకోవాల్సి ఉందని చెప్పారు. జాతీయ, అంతర్జాతీ అంశాలను వివరిస్తూ భవిష్యత్తులో వాటిని ఉదాహరణగా తీసుకొని జాగ్రత్త వహించాలన్నారు.

కోర్టు వ్యవహారాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) పాత్రపై మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి ఎం. సుందర్ విశ్లేషణ చేశారు. ఏఐ అనేది న్యాయమూర్తులకు సహకారిగా మాత్రమే ఉంటుందని, ప్రత్యామ్నాయం కాదని అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తులు ఏఐ టెక్నాలజీని పరిగణనలోకి తీసుకోవచ్చుని, కానీ దానినే తుది నిర్ణయంగా, అంతిమ ప్రామాణికంగా తీసుకోరాదని సూచించారు. కేరళ హైకోర్టు న్యాయమూర్తి ఎ.ఎం. ముస్తాక్యు బ్లాక్ చైన్ టెక్నాలజీ గురించి మాట్లాడారు. కేరళ హైకోర్టులో అనుసరిస్తున్న ఏఐ టెక్నాలజీ గురించి పీపీటీ ద్వారా వివరించారు. ఈ– కోర్టు రూముల గురించి, సాంకేతిక సిబ్బంది సహకారం గురించి తెలిపారు. కేరళలో కోర్టు వ్యవహారాల నివేదికలను రూపొందించేందుకు ఏఐ, గూగల్ నోట్ బుక్ సాయం తీసుకుంటున్నామని వెల్లడించారు. ఏఐ వినియోగంలో సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సదస్సు ముగింపు సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, ఏపీ జ్యుడీషియల్ అకాడెమీ ప్రెసిడెంట్ జస్టిస్ రవినాథ్ తిల్హారీ వందన సమర్పణ చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, ఇతర సీనియర్ న్యాయమూర్తులు, హైకోర్టు, జిల్లా కోర్టుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# విశాఖలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రజల సహకారం అవసరం




**మొదటి పేజీ తరువాయి...**

చిక్కుకొని ఒక ప్రధాన సమస్యగా పర్యావరణానికి హాని కలిగిస్తూ జీవీఎంసీ కి ఆర్థిక భారంగా ఉంటున్నాయన్నారు.ఒక్క విశాఖ నగరంలోనే ఒక్క రోజుకు 15 టన్నుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ప్రజలు వినియోగిస్తున్నారన్నారు. వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన వస్తువులను ఉత్పత్తి ,సరఫరా చేసుకునేందుకు ఉత్పత్తిదారులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వారికి కల్పించేలా జీవీఎంసీ చర్యలు చేపడుతుందని, ప్రజలకు అవగాహన కల్పిస్తూనే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యాపారం, వినియోగం ,ఉత్పత్తి, సరఫరాదారులపై తదుపరి జరిమానాలు విధించడమే కాకుండా చట్టపరమైన చర్యలు కూడా చేపట్టబడతాయని కమిషనర్ తెలిపారు. విశాఖ నగర పర్యావరణాన్ని కాపాడుతూ, ప్లాస్టిక్ రహిత నగరంగా దేశంలోనే విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు,విశాఖ నగరాన్ని అభివృద్ధి పదములు తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ యంత్రాంగం నిత్యం కృషి చేస్తుందని, అందుకు ప్రజా



సహకారమే ఇటువంటి కార్యక్రమాలు ముఖ్య భూమిక అని ఆ దిశగా ప్రజలందరూ నగర అభివృద్ధి సహకరించాలన్నారు.

అనంతరం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్స్టా కమ్యూనిటీ యాజమాన్యం సామాజిక బాధ్యతతో 100 అడుగుల క్లాత్ బ్యానర్ రూపొందించి ఆర్కే బీచ్ మత్స్య దర్శిని ప్రాంతం నుండి జీవీఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీప బీచ్ లో "ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్ "పేరున ఏర్పాటు చేసిన "సాండ్ ఆర్ట్" వరకు వాక్ థాన్ లో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్, సినీనటి పావని జీవీఎంసీ అధికారులతో కలిసి పాల్గొని , బీచ్ లో వ్యర్థాలను వెలికి తీశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి సహకరించిన అందరికీ కమిషనర్ అభినందనలు తెలిపారు.

అనంతరం రాజమహేంద్రవరానికి చెందిన క్రంచి బిస్కెట్ కప్స్ ఉత్పత్తిదారులు విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రేరణ పొంది, ప్లాస్టిక్ పొర కలిగిన టీ కాఫీ కప్పులు, ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగే వారికి ప్రత్యామ్నాయంగా రాగి పిండితో తయారుచేసిన క్రంచి బిస్కెట్ టీ కప్పులను ఉత్పత్తి చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ "టీ తాగండి -కప్పు తినండి "అనే నినాదంతో ఏర్పాటు చేసిన "టీ "ని సరఫరా చేయగా ఆ క్రంచీ కప్పులో జీవీఎంసీ అధికారులతో కలిసి కమిషనర్ "టీ" ను సేవించి స్ఫూర్తిని కలిగించారు. ఇటువంటి సామాజిక స్పృహ కలిగిన క్రంచి కప్స్ ఉత్పత్తిదారులైన పొన్నాడ మణికుమారి, అలమూరి ఖేజియా లను అభినందించారు.

అనంతరం విశాఖ నగరానికి చెందిన పుష్ప-2 చిత్రం సినీనటి కుమారి పావని మాట్లాడుతూ విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించిన జీవీఎంసీ యంత్రాంగానికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మనిషిని ఈ ప్లాస్టిక్స్ ఆడంబరంగా ఆకర్షిస్తూ సకల మానవాళికి, మూగజీవుల ప్రాణాలకు హాని కలిగిస్తున్నాయని ,వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు, భావితరాలకు భవిష్యత్తు బాటవేసెలా మన పర్యావరణాన్ని కాపాడే దిశగా ఒక బృహత్తర కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రారంభించి నిర్వహిస్తున్నందుకు విశాఖ వాసులుగా మనమందరం మన ఆరోగ్యాలను మంచి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు జీవీఎంసీ కి విశాఖ నగర ప్రజలందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్. వి నరేష్ కుమార్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వలన కలిగే అనర్థాలు ,ప్రత్యామ్నాయాలు వినియోగం వలన కలిగే లాభాలు, లభిస్తున్న వస్తువులు తదితర విషయాలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్.ఎస్ .వర్మ ,డి.వి. రమణమూర్తి, జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్, సహాయ వైద్యాధికారులు డాక్టర్లు కిరణ్ కుమార్, సునీల్ కుమార్, అప్పలనాయుడు, 600 మందికి పైగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రతినిధులు, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్స్టా కమ్యూనిటీ సభ్యులు, జీవీఎంసీ ఉద్యోగులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.







# పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు

## మద్దిలపాలెంలో రోడ్డు సేఫ్టీ వారోత్సవాలు

విశాఖపట్నం జనవరి 19 మనం న్యూస్ : రోడ్డు సేఫ్టీ వారోత్సవాల లో భాగంగా మద్దిలపాలెం ట్రాఫిక్ పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ వద్ద విశాఖపట్నం సిటీ నగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్ల కు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఏ డి సి పి కె ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఏసిపి ఎస్ వాసుదేవ రావు ఆధ్వర్యంలో ద్వారక ట్రాఫిక్ సర్కిల్ సిఐ కె ఎస్ ఎన్ వి ప్రసాద్, ఎస్ హెచ్ ఓ ఎంవీ పి పి ఎస్ శిబిరాన్ని నిర్వహించారు. వి కనకారావు అధ్యక్షతన హెవీ వెహికల్స్ డ్రైవర్, ఆటో డ్రైవర్స్ కు వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని బీపీ , కళ్ళు, రక్త పరీక్షలు చెక్ చేయడమైనది.

# విఎంఆర్డీఏ కార్యదర్శిగా పి.మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

విశాఖపట్నం జనవరి 19 మనం న్యూస్ : ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం పార్వతీపురం, తోటపల్లి బ్యారేజ్ యూనిట్ -%×××% డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పి మురళీకృష్ణ ఆదివారం ఉదయం విఎంఆర్డీఏ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.





## పీఎం జన్ మన్ ఇళ్లకు ఐదు లక్షలు రూపాయలు కేటాయించాలి

**అర్హత ఉన్న అన్ని తెగల వారికి ఇల్లులు మంజూరు చేయాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్**

ముంచంగిపుట్టు జనవరి 19 (మనం న్యూస్): పివిటీజీలకు మంజూరు చేసిన పీఎం జన్మన్ పథకం ఇల్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించి, అర్హత ఉన్న అన్ని తెగల వారికి ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పివిటిజిలకు పీఎం జన్ మన్ ద్వారా ఇల్లులు నిర్మాణం కోసం 2 లక్షల 39 వేల రూపాయలు కేటాయించిందని ఆదివాసీలు కొండలో రహదారి లేని ప్రాంతంలో నివాసం ఉంటున్నారని,దానికి తోడు విపరీతంగా సిమెంట్,ఇసుక,కాంక్రీట్,స్టీల్ పెరిగిపోవడంతో ప్రభుత్వం కేటాయించిన డబ్బులు నిర్మాణానికి సరిపోవడం లేదని అందుకు 5 లక్షల రూపాయలు కేటాయించాలనీ,ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే భవిష్యత్తులో లబ్ధిదారులతో చలో ఐటీడీఏ కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్,నాయకులు ఎం. నర్సింగ్ పడాల్,ఎస్.గాసీ రామ్ దొర, ఎంఎం శ్రీను పాల్గొన్నారు.

## రైతుల ఇంటి వద్దనే పశువులకు వైద్యం

**గంగవరం మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు**

**పశువైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక.**



గంగవరం, జనవరి 19. మనంన్యూస్: రంపచోడవరం డివిజన్ గంగవరం మండలం లో రైతులకు తమ ఇంటి వద్దనే పశువులకు వైద్యం అందించాలనే సంకల్పంతో ప్రభుత్యం రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందని నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక. అప్పన్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ 20 నుండి 31 వరకూ పది రోజుల పాటు గంగవరం మండలము లో ప్రతీ గ్రామపంచాయతీ లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరాలలో సాధారణ వ్యాధులకు, గర్భకోశవ్యాధులకు చికిత్స తో పాటు లేగదూడలకు ఏటికపాముల నివారణకు, గొర్రెలు, మరియు మేకలలో వ్యాధినిరోధక టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పశుసంపద కల్గిన రైతులు వినియోగించుకోవాలని అయన కోరారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మే నిర్ణయం రద్దు చేయాలి

## సిపిఎం నేతల డిమాండ్




విశాఖపట్నం జనవరి 19 మనం న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్ ను స్ట్రాటజిక్ సేల్ పేరుతో 100% అమ్మడానికి కేంద్ర బిజెపి మంత్రివర్గం 2021 జనవరి 27న ప్రకటించిందని, ఈ నిర్ణయాన్ని రద్దు చేస్తూ ప్రధాని వెంటనే ప్రకటన చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే లోకనాథం డిమాండ్ చేశారు.

స్టీల్ ప్లాంట్ అమ్మే నిర్ణయం రద్దు, సెయిల్ లో విలీనం, సొంత గనులు కేటాయిస్తూ ప్రధాని మోదీ ప్రకటన చేసేలా చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ లు ఒత్తిడి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం విశాఖ జిల్లా కమిటీ నేడు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహా ధర్నా కార్యక్రమం చేపట్టింది.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే లోకనాథం మాట్లాడుతూ కూటమి నాయకులు కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీకే పరిమితం కాకుండా ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీ ప్లాంటుకు తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని, విశాఖ ఉక్కును సెయిలో లో విలీనం చేయడం ద్వారా ప్రభుత్వ రంగంలో బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్లాంటుకు సొంత గనులు లేక ప్రతి టన్ను స్టీల్ ఉత్పత్తికి అదనంగా □4,000 భారం పడుతోందని స్టీల్ నష్టాలకు ఇదో ప్రధాన కారణమని అన్నారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్టీల్ పరిశ్రమలకు సొంత గనులు ఇచ్చి ,లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు కు ఎందుకు సొంత గనులు కేటాయించారని కేంద్రాన్ని నిలదీశారు.ఇంకా ప్లాంట్ నిర్మాణం కాని మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు గనులు కోసం ఆరాటపడుతున్న చంద్రబాబు విశాఖ ఉక్కుకు సొంత గనుల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో అశేష త్యాగాలతో విశాఖ ఉక్కు సాధించబడిందని ఇదే పోరాటస్ఫూర్తితో స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో రక్షించుకునేందుకు ఉద్యమం ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు .

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోయిందని చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ ప్రకటిస్తున్నారు .కానీ ప్రధాని మోదీ చేత ఈ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

విశాఖ పట్టభద్రుల పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దోచిపెట్టడమే కేంద్ర బిజెపి ప్రభుత్వం తన విధానంగా పెట్టుకుందని , దీనికి బాబు ,పవన్, జగన్ లు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టం హామీ ప్రకారం కడపలో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేయాలి. ప్లాంట్ ఏర్పాటు చేయాలని వెనుకబడిన రాయలసీమ వాసులు పోరాడుతుంటే ముఖ్యమంత్రి స్పందించరు. ప్రజలు అడగని అనకాపల్లి జిల్లాలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధపడుతున్నారు. ఇది ఈ జిల్లా ప్రజల మీద ఉన్న ప్రేమతో కాదు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ విశాఖ ఉక్కును దెబ్బతీయటమే దీని లక్ష్యం. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. కార్పొరేట్లకు తమ దోపిడీ కొనసాగడానికి ఎటువంటి ఆందోళనలు లేని ప్రశాంత వాతావరణం కావాలని ,విశాఖ ఉక్కు కు ప్యాకేజీ మాత్రమే ప్రకటించి , కార్మిక,ప్రజా పోరాటాన్ని శాంతింపజేసి ,మిట్టల్ ప్లాంట్ ఏర్పాటు అయ్యాక విశాఖ ఉక్కును కబలిస్తారని, ఈ కుట్రలు పట్ల విశాఖ ఉక్కు కార్మికులు ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కేంద్ర మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయం ప్లాంట్ మెడ మీద కత్తిలా వేలాడుతున్నదని, దీనిని రద్దు చేసే వరకు విశాఖ ఉక్కు కార్మికులు తమ సమైక్య పోరాటాన్ని మరింత ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని ప్రధాని, దేశంలో నెంబర్ వన్ స్థానంలోకి తీసుకువస్తామని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, కూటమి నేతలు ప్రకటనలు గుప్పిస్తున్నారు. ప్లాంట్ అభివృద్ధి మీద వీరికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా , ప్లాంటులో ఉత్పత్తి కారకులైన కార్మికుల నాలుగు నెలల జీతాల బకాయిలు తక్షణమే చెల్లించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రెండు బ్లాస్ట్ ఫర్నేసులు పూర్తి ఉత్పత్తితో నడుపుతామని, మూడవ బ్లాస్ట్ ఫర్నేసును ఆగస్టు నెలలో నడుపుతామని ప్రకటనలు చేస్తున్నారు .మరోవైపు ఉత్పత్తి చేయాల్సిన ఆఫీసర్లను, పర్మినెంట్ కార్మికులను బదిలీలు, విఆర్ఎస్ పేరు తో భారీగా తగ్గించడానికి సిద్ధపడ్డారు. మెడికల్ చెక్ అప్, టెండర్లు లో 30% కార్మికుల తగ్గింపు పేరుతో వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడానికి పూనుకుంటున్నారు. వేల సంఖ్యలో కార్మికులను తొలగించి పూర్తి ఉత్పత్తి ఎలా సాధించగలరని ప్రశ్నించారు. విఆర్ఎస్ ను ,అక్రమ తొలగింపులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్లాంట్ కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులు 8500 మంది ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమి నేతలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వీరికి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పద్మ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను అమ్మే నిర్ణయం కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు సంవత్సరాల క్రితం ఉద్యమం ప్రారంభమైందని, ఇప్పటికీ ఈ డిమాండ్ పరిష్కారం కాలేదని, ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం రద్దయ్యేవరకు ఉద్యమం ఉదృతం చేయాలని విశాఖ ఉక్కు కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. కూటమి నేతలు మోడీ ప్రభుత్వంతో ఈ ప్రకటన చేయించి సంబరాలు జరిపితే ప్రజలు హర్షిస్తారని హితవు పలికారు.

కార్యక్రమానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు యు. రామస్వామి ,జె అయోధ్యరాం, వైటిదాస్ ,నమ్మి రమణ, జి శ్రీనివాసరావు , సిపిఎం విశాఖ జిల్లా నాయకులు వి కృష్ణారావు ,ఎం సుబ్బారావు ,పి పైడిరాజు ,బి ఈశ్వరమ్మ ,బి వెంకటరావు ,ఎం రాంబాబు, కే రమాప్రభ,డి అప్పలరాజు, వి. నరేంద్ర కుమార్ తదితరులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై గీతాలను ఆలపించారు.

# మీ ఇళ్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

## పిఎం సూర్యఘర్ పథకంతో బిల్లులకు చెక్

## అదనపు ఆదాయానికీ మార్గం

విజయనగరం జిల్లా, జనవరి 19 మనం న్యూస్ : విద్యుత్ బిల్లులనుంచి విముక్తి పొందడానికి చక్కని పరిష్కరాం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం. పైగా ఈ పథకం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందే అవకాశం లభిస్తుంది. మీ ఇల్లే ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారుతుంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో ఇప్పుడు సోలార్ రూఫ్‌టాప్ పథకం సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చింది.




### మీఇళ్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

రోజుకూ పెరిగిపోతున్న విద్యుత్తు బిల్లుల సమస్యకు పరిష్కారం చుపించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక అద్భుతమైన పథకాన్ని తీసుకొచ్చింది. ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుని ఉచిత కరెంటు పొందవచ్చు. జీవితాంతం ఉచిత విద్యుత్తు పొందడమే కాదు మిగులు విద్యుత్తును విక్రయించి ఆదాయమూ పొందవచ్చు. అదే ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన. దేశ వ్యాప్తంగా కోటి కుటుంబాలకు సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్ల వరకు ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రూ.78 వేల చొప్పున సబ్సిడీని అందిస్తోంది.

### సబ్సిడీ ఇలా

పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్‌కు కేంద్రప్రభుత్వం రూ.30 వేలు స్వబిడీ ఇస్తుంది. రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు అయితే మరో రూ.18 వేలు సబ్సిడీ అందిస్తుంది. అంటే ఇంటిపై 3 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసుకుంటే రూ.1.45 లక్షలు ఖర్చవుతుంది. దీనిపై కేంద్రం రూ.78 వేలు రాయితీ అందిస్తుంది. మిగితా సొమ్మును ఎలాంటి గ్యారంటీ లేకుండానే బ్యాంకు ద్వారా రుణం తీసుకోవచ్చు.

### విద్యుత్ బిల్లుకు ఆదా

నెలకు 0-150 యూనిట్ల వరకు కరెంట్ వాడుకునే వారికి కేవలం 100 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే, 1-2 కిలోవాట్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవచ్చు. 150-300 యూనిట్ల వరకు అయితే 2-3 కిలోవాట్ల ప్యానళ్లు ఏర్పాటు చేసుకోవచ్చు. ఆపైన సైతం ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే సబ్సిడీ మాత్రం గరిష్ఠంగా రూ.78 వేలు మాత్రమే వస్తుంది. ఈ స్కీమ్ ద్వారా వచ్చే విద్యుత్తును మీ అవసరం మేరకు వాడుకుని, మిగిలిన కరెంటును నెట్ మీటరింగ్ ద్వారా ఇతరులకు విక్రయించుకోవచ్చు. ఎపి ట్రాన్స్ కోకు విక్రయించే ప్రతీ యూనిట్‌కు ప్రభుత్వం రూ.2.50 పైసలు చెల్లిస్తుంది.

### ఏడాదికి రూ.30వేలు ఆదా

సూర్య ఘర్ అధికారిక వెబ్‌సైట్లో పేర్కొన్న వివరాల ప్రకారం 1 కిలోవాట్‌కు 120 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రస్తుత రేట్ల ప్రకారం నెలకు రూ.1000 బిల్లు వస్తుంది. సోలార్ ప్యానళ్ల ఖర్చు రూ.338 మాత్రమే. అంటే ఏడాదికి రూ. 8 వేలు ఆదాయ అవుతుంది. 240 యూనిట్లు వినియోగిం వారికి నెలకు రూ.2 వేలు బిల్లు వస్తుంది. సోలార్ వ్యవస్థ ద్వారా రూ.333 ఖర్చవుతుంది. 360 యూనిట్లు వినియోగించే వారికి అయితే ఏడాదికి రూ.32 వేలు ఆదా అవుతాయి.

### దరఖాస్తు విధానం ఇలా

పీఎం సూర్య ఘర్ పోర్టల్ pmsuryaghar.gov.inలో రిజిస్టర్ చేసుకోవాలి. మీ రాష్ట్రం, విద్యుత్తు సరఫరా కంపెనీ ఎంపిక చేసుకోవాలి. విద్యుత్ కనెక్షన్ నంబర్, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడీ ఇవ్వాలి.

ఆ తర్వాత మీ విద్యుత్తు కన్స్యూమర్ నంబర్, ఫోన్ నంబర్‌తో లాగిన్ కావాలి. రూఫ్ టాప్ సోలార్ కోసం అప్లయ్ చేయాలి. ఫారం ఫిల్ చేసి డిస్కమ్ నుంచి అనుమతులు వచ్చే వరకు వేచి ఉండాలి. అనుమతులు వచ్చిన తర్వాత డిస్కమ్ గుర్తింపు పొందిన విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలి. ఆ తర్వాత వివరాలను పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేయాలి.

నెట్ మీటర్ ఇన్‌స్టాల్ చేశాక డిస్కమ్ అధికారులు తనిఖీ చేస్తారు. ఆ తర్వాత కమిషనింగ్ సర్టిఫికెట్ ఇస్తారు. ఈ రిపోర్ట్ వచ్చాక మీ బ్యాంకు ఖాతా వివరాలతో క్యాన్సిల్ చేసిన చెక్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి. 30 రోజుల్లో సబ్సిడీ వస్తుంది.






### ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలి

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జిల్లా కలెక్టర్

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం సామాన్యులకు ఒక వరం. ఇళ్లపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. మీ ఇంటికి అవసరమైన విద్యుత్‌ను ఇంటిపైనే ఉచితంగా ఉత్పత్తి చేయొచ్చు. సుదీర్ఘకాలం సూర్యఫలకాలు పనిచేస్తాయి. మీరు పెట్టిన పెట్టుబడి ఐదేళ్లకే తిరిగి వస్తుంది. జిల్లాలోని సుమారు 50వేల ఎస్సి, ఎస్‌టి ఇళ్లకు ఈ యూనిట్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించారు. మిగిలిన వారు కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని తమ ఇళ్లపైన లేదా ఖాళీ స్థలాల్లో సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాం.

# కార్మిక సంఘాలపై బిజెపి మాజీ ఎమ్మెల్సీ తప్పుడు మాటలు కట్టి పెట్టాలి

## లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

## ఆర్.కె.ఎస్.వి కుమార్ హెచ్చరిక

విశాఖపట్నం, జనవరి 19 మనం న్యూస్ : శాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయవద్దంటూ త్రికరణ శుద్ధితో కార్మిక సంఘాలు పోరాటం చేస్తుండగా, బిజెపి మాజీ ఎమ్మెల్సీ మాధవ్ కార్మిక సంఘాలపై బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు చేయడం సరికాదని, ఆ ప్రకటనను ఆయన వెనక్కి తీసుకోవాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి  ఆనందించి ప్రశంసించారు. సీనియర్ కచేరిలలో కాళీ ప్రసాద్ వేణువు, లలిత చంద్రశేఖర్ గాత్రం, సుశారాపు లక్ష్మి గణపతి వైయలిన్,. సరస్వతి విద్యార్థి గాత్ర కచేరిలు అత్యున్నత స్థాయిలో ఉండి శ్రోతల హర్షద్వానాలతో అభినందించారు.

# మాజీ సీఎం, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌కి కృతజ్ఞతలు

## మజ్జి శ్రీనివాసరావు(చిన శ్రీను)



విశాఖపట్నం జనవరి 19 మనం న్యూస్ : విశాఖ జిల్లాలో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్తగా తనను నియమించిన వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి  వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమయనకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన శ్రీను) కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా భీమిలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని... సమష్టి కృషితో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ..వారి సలహాలు సూచనలు తీసుకుంటానన్నారు. అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పార్టీ పురోగతికి నిరంతరం శ్రమిస్తానన్నారు. పార్టీ జెండా మోసే కార్యకర్తలకు, అధినేత తరపున అండగా ఉంటానని ఈ సందర్భంగా భరోసా కల్పించడమే కాకుండా వారిలో నూతనోత్సాహం నింపుతా.. ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తా హామీ ఇచ్చారు. అంతేకాకుండా జగనన్న బాటలో నడిచే క్రమశిక్షణ గల వైఎస్ఆర్సీపీ కార్యకర్తలను..పార్టీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలా అధినేత జగన్మోహన్ రెడ్డి తరపున భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు.

# రైతులు బిందు, తుంపర్ల సేద్య పరికరాలను రాయితీపై పొందండి

**ఏపీఎంఐపి ఆన్లైన్ పోర్టల్ లో త్వరితగతిన నమోదు చేసుకోవాలి**

**జిల్లా పథక సంచాలకులు పి.ఎన్.వి. లక్ష్మీనారాయణ**



విజయనగరం జిల్లా, జనవరి 19 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద అమలవుతున్న బిందు మరియు తుంపర్ల సేద్య పరికరాలను రాయితీపై పొందుటకు అర్హులైన నీటి సదుపాయం గల జిల్లాలోనే రైతాంగం ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఆసక్తిగల రైతు సోదరులు ఏపీఎంఐపి ఆన్లైన్ పోర్టల్ లో త్వరితగతిన నమోదు చేసుకోవాలని జిల్లా పథక సంచాలకులు పి.ఎన్.వి. లక్ష్మీనారాయణ కోరారు. ఈ పథకానికి రాయితీ పొందడానికి రైతులకు బోరు లేదా బావి ఒంటి నీటి సదుపాయం ఉన్న వారు అర్హులు. ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న సన్నకారు రైతులకు 90% రాయితీపై గరిష్టంగా రెండు లక్షల పదివేల రూపాయలు డ్రిప్ ఇరిగేషన్ కి రాయితీ ఇవ్వబడునని తెలిపారు. 5 ఎకరాల నుండి 12:50 ఎకరాలు లోపు ఉన్న రైతులకు 50 శాతం పై బిందు సేద్యం పరికరాలు మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి కౌలు రైతులు కూడా అర్హులని తెలిపారు. ఏడు సంవత్సరాల క్రితం మంజూరు కాబడిన డ్రిప్ వేసుకున్న రైతులు కూడా మరల కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వము రైతులను ప్రోత్సహించే ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. రైతులు పండిస్తున్న అన్ని రకాల పండ్లతోటలు కూరగాయలు పూల తోటలో ఆయిల్ కొబ్బరి తదితర పంటలకు డ్రిప్ ఇరిగేషన్ అనుకూలమని తెలిపారు.

# నేటి నుంచి ఇంటర్న్ షిప్ మేళా

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్**

అల్లూరి జిల్లా పాడేరు, జనవరి 19 మనం న్యూస్: ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించడానికి ఈ నెల 20, 21 వ తేదీన జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయం ఐటీడీఏ పాడేరు, వైటీసీ రంపచోడవరం, ఐటీడీఏ చింతూరులలో ఇంటర్న్షిప్ మేళాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పదవ తరగతి, పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ పూర్తి చేసి 21 నుండి 24 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగ యువతకు స్టైఫెండ్ కింద నెలకు అయిదారు వేల రూపాయలు చెల్లిస్తూ ఏడాది పాటు ఇంటర్న్ షిప్ కల్పిస్తామని వివరించారు. ఆ సమయంలో భీమా సౌకర్యం, పీఎం జీవన్ జ్యోతి, బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన లాంటి సౌకర్యాలు అందిస్తామన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కింద లబ్ధి పొందదలచిన అభ్యర్థులు పైన తెలిపిన కార్యాలలో ధృవ పత్రాలతో హాజరు కావాలని కోరారు

రాష్ట్రంలో రూ. 800 కోట్ల ఖర్చుతో ప్రముఖ టాప్-500 కంపెనీల్లో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు ఈ స్కీమ్ ఉద్దేశించబడిందని తెలిపారు. అయితే అభ్యర్థులు పూర్తి వివరాలకు పాడేరు - 9949927899,

రంపచోడవరం 9398338105

చింతూరు:63054 52812

నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

# ఘనంగా త్యాగరాజ స్వామి వారి 178వ వర్ధంతి ఉత్సవాలు




విశాఖపట్నం జనవరి 19 మనం న్యూస్

త్యాగరాజ స్వామి వారి 178వ వర్ధంతి ఉత్సవాలు కళాభారతిలో 17వ తారీఖున ప్రారంభమై ఆదివారం మూడవరోజు. ఈరోజు ముందుగా ట్రస్ట్ కార్యదర్శి శ్రీరామదాసు డాక్టర్ రాంబాబు, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ శ్రీ పంతుల గోపాలరావు , మేనేజర్ మోహన్ దాస్ జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు.

ఆరేళ్ల నుంచి పది ఏళ్ల లోపల పిల్లలు 11మంది ఒకే వేదిక మీద కూర్చుని త్యాగరాజ స్వామి కృతులు అత్యంత అద్భుతంగా గానం చేసినప్పుడు ఉన్న ప్రేక్షకులు అందరూ హర్షద్వానాలతో చప్పట్లు కొట్టి వారిని ఎంతో ప్రోత్సహించి ఆనంది ఆనందించారు.

పిల్లల కచేరి అయిన తర్వాత కార్యదర్శి %ణతీ%. రాంబాబు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో ఇంత అద్భుతంగా పాడిన ఈ చిన్నారులు భావిభారత అద్భుత సంగీత కళాకారులవుతారు అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ఆ పిల్లల గురువుని తల్లిదండ్రులను అభినందించి ప్రశంసించారు. త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం ఇలాంటి పిల్లలకి వేదిక ఇచ్చి ప్రోత్సహించాలని అని. అది ఈరోజు నెరవేరుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కోశాదికారి సుసర్ల రామగోపాల్ పిల్లలు అందిరిని అభినందించారు. ఉదయం 12 గంటలకు కచేరీలో డాక్టర్ ద్వారం త్యాగరాజు గాత్ర విద్వాన్సులు శ్రీ త్యాగరాజ స్వామి వారు అమ్మవారి మీద రాసిన అనేక పాటలను ఎంచుకొని అమ్మవారిని సాక్షాత్క రించేటట్టుగా అద్భుతంగా ప్రసంగిస్తూ గానం చేశారు. అందరికీ కీర్తన అర్థమయ్యేటట్టుగా తెలియజేస్తూ పాడిన పద్ధతిని అందరూ ఆనందించి ప్రశంసించారు. సీనియర్ కచేరిలలో కాళీ ప్రసాద్ వేణువు, లలిత చంద్రశేఖర్ గాత్రం, సుశారాపు లక్ష్మి గణపతి వైయలిన్,. సరస్వతి విద్యార్థి గాత్ర కచేరిలు అత్యున్నత స్థాయిలో ఉండి శ్రోతల హర్షద్వానాలతో అభినందించారు.



# జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.**

**జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్**



విశాఖపట్నం, జనవరి 19 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 జనవరి 20 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు జనవరి 20 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.